మాజీ ఎమ్మెల్యే కందాళ జన్మదిన వేడుకలు

కూసుమంచి సెంటర్‌లో కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కూసుమంచి, జనవరి 9: మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల ను మండలంలో గురువారం బీఆర్ఎస్ నాయకు లు జరుపుకున్నారు. కూసుమంచి సెంటర్‌లో కేకట్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, కార్యద ర్శి ఆసీఫ్ పాషా, నాయకులు ఇంటూరి శేఖర్, ఎండపల్లి వరప్రసాద్, గుండా సంజీవరెడ్డి, బొక్కా నర్సింహారెడ్డి, తిప్పని అలివేలమ్మ, బజ్జూరి రాంరెడ్డి, శ్రీను, మొక్కలపల్లి రామకృష్ణ, వడ్త్యా బాలకృష్ణ, వెంకన్న, శ్రీను, యాదగిరి, రమేశ్, బజార్, ఉపేందర్ పాల్గొన్నారు. లింగారాంతండాలో కందాళ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, జనవరి 9: మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి జన్మదిన వేడుకను గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న కేక్‌కట్ చేసి కందాళకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆలస్యం నాగేశ్వరావు, చామకూరి రాజు, బోడ మంచానాయక్, ఆర్మి రవి, పరికపల్లి చంద్రశేఖర్, పోలిపొంగు వెంకటేశ్వర్లు, కొప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కందాళ స్వగ్రామైన రాజారంలోను జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

టికెట్లు లేకుండా సినిమాకు రావద్దు: ఏసీపీ

మామిళ్లగూడెం, జనవరి 9: గేమ్ ఛేంజర్ సినిమా విడుదల నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు ప్రదర్శించే ఎక్స్‌ట్రా షో సంబంధించిన ఆన్‌లైన్ టిక్కెట్లు లేకుండా సినిమా థియేటర్ పరిసరాలకు ఎవరూ రావద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణ మూర్తి గురువారం సూచించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యల్లో భాగంగా టికెట్లు లేని వారిని థియేటర్ల పరిసరాలకు అనుమతించడం లేదని అన్నారు. అదేవిధంగా థియేటర్ల వద్ద బాణాసంచా కాల్చడం నిషేధమని తెలిపారు. శాంతియుత వాతావరణానికి ప్రజలు, సినీ అభిమానులు పోలీసులకు సహకారించాలని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.

పలువురిని పరామర్శించిన జడ్పీ మాజీ చైర్మన్

అప్పారావుతో మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజు

మధిర, జనవరి 9: మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడులో పలు కుటుంబాలను జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు గురువారం పరామర్శించారు. అనారోగ్యానికి గురైన వీరంశెట్టి సీతారామయ్య సతీమణిని, యన్నంశెట్టి కోటేశ్వరరావు తండ్రి వెంకట్రావును, చిన్నకృష్ణకుమారి, ముక్కు కొండలను ఆయన పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, పార్టీ పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, నాయకులు ఉమామహేశ్వరరెడ్డి, ఆళ్ల నాగబాబు, పరిశ శ్రీనివాసరావు, నాగులవంచ రామారావు, చీదిరాల రాంబాబు, ఖురేష్, మీరా, దోర్నాల కోటేశ్వరరావు, వంకిమళ్ల నాగేశ్వరరావు, గాలి నాగేశ్వరరావు, వీరంశెట్టి కృష్ణ, కొంగర దేవరాజు పాల్గొన్నారు.

రవితేజకు నివాళి

మధిర, జనవరి 9: మధిర రైల్వే క్వార్టర్స్‌లో గొల్లమందల ముత్యం మనువడు గొల్లమందల రవితేజ ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు గురువారం వెళ్లి రవితేజ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు మొండితోక జయాకర్, బొబ్బిళ్లపాటి నాగేశ్వరరావు, వెంగళ కనకయ్య, రాజారావు తదితరులు ఉన్నారు.

సుబ్బారావుకు మంత్రి తుమ్మల నివాళి

సత్తుపల్లిటౌన్, జనవరి 9: మండలంలోని తాళ్లమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు దశదినకర్మను గురువారం నిర్వహించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాథం తదితరులు ఉన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ

విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేస్తున్న సంస్థ బాధ్యులు

ఎర్రుపాలెం, జనవరి 9: మండలంలోని రేమిడిచర్ల ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు స్వేచ్ఛ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు. ఆ సంస్థ కార్యదర్శి డాక్టర్ చల్లా కోటయ్య మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్లాస్టిక్ వాడకానిన తగ్గించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కొలికపోగు శ్రీనివాసరావు, నక్క వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎరమల వెంకట్రామిరెడ్డి, ఇనుపనూరి పుల్లమ్మ, పుప్పాళ్ల రాంబాబు, చిన్నం శెట్టి ఫణీకుమార్, సతీశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
★I, KATTA DANAIAH (OLD NAME) S/o. Katta Rathnam, R/o. 5-4-99/7/3A, Parsibandam, Khammam City and District, Telangana, Changed MY NAME AS KATTA GNANANANDAM (New name), for all purpose.
KMM
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

లేబర్ యాక్ట్ ప్రకారం జీతాలు ఇవ్వాలి

కూసుమంచి, జనవరి 9: మిషన్ భగీరథలో పని చేస్తున్న ఎలక్ట్రికల్ వర్కర్లకు ఎస్‌కే ఎలక్ట్రికల్ ఏజెన్సీ వహీద్ జీతాలు సక్రమంగా ఇవ్వటం లేదని, లేబర్ యాక్ట్ ప్రకారం జీతాలివ్వాలని కోరుతూ యూనియన్ బాధ్యులు మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీరింగ్‌కు గురువారం వినతి ప్రతాన్ని అందజేశారు. కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ (బీఆర్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు మద్దెల రవి, సీఐటీయు జిల్లా అధ్యక్షుడు అన్నం వెంకయ్య, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు వేల్పుల అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గోదావరి జలాలతో జిల్లా సస్యశ్యామలం

- త్వరలో సత్తుపల్లి, వైరాకు గోదావరి జలాలు
- ఖరీఫ్ పంట నుంచి పంటల బీమా పథకం అమలు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సత్తుపల్లి, జనవరి 9: గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని, ఆ దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయ భవనం, గోదామును ఆయన ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి ప్రారంభించారు. తుమ్మల మాట్లాడుతూ సాగర్‌పై లిఫ్ట్ ఏర్పాటు చేసి చివరి భూముల వరకు సాగునీరు తీసుకువచ్చామని, చెక్ డ్యాంలు నిర్మించామని, తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలోనే రాబోతున్నాయన్నారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలని తాను ఆకాంక్షించానని, కృష్ణా జలాలు రాని పక్షంలో కూడా గోదావరి నీటితో ఖమ్మం జిల్లాలో సాగు నీరు అందాలని, ఈ ప్రాంతం పచ్చగా ఉండాలని ఆలోచించి ఎత్తి పోతల ద్వారా ఖమ్మం జిల్లాకు గోదావరి నీటిని తీసుకొస్తున్నామన్నారు. రాబోయే సంవత్సరానికి సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలకు గోదావరి జలాలు చేరుతాయని మంత్రి తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకొని మాఫీ కాని అర్హులైన రైతులు ఉంటే వివరాలు అందించాలని, వారికి కూడా రుణమాఫీ చేస్తామన్నారు. రైతును ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో రూ.12 వేల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. వివిధ కారణాలతో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజుల్లో రూ.5 లక్షలు చేరే విధంగా రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తామన్నారు. రాబోయే ఖరీఫ్ పంట నుంచి ప్రతి పంటకు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్తల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డీసీసీబీ సీఈవో వెంకటఆదిత్య, పీఏసీఎస్ గంగిదేవిపాడు చైర్మన్ తూము వీరభద్రరావు, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

కారేపల్లి, జనవరి 9: స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంక్ రుణాలు తీసుకున్న మహిళలు ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరా మహిళా స్త్రీ శక్తి ద్వారా ఏర్పాటు చేసిన టీ స్టాల్‌ను, తొడిదలగూడెంలో స్వయం సహాయక సంఘం సభ్యురాలు ఏర్పాటు చేసిన నాటు కోళ్ల ఫారంను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కారేపల్లి సాయిబాబా దేవాలయం, సామ్యతండా ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణాల్లో అయ్యప్ప, ఆంజనేయ స్వాముల మాలధారుల ఇరుముడులకు హాజరయ్యారు. కార్యక్రమాలలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో సురేందర్, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఐకేపీ సీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యమున్న టీచర్లను తయారుచేయాలి

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 9: జిల్లాలోని డైట్ కళాశాల ద్వారా నైపుణ్యం గల ఉపాధ్యాయులను తయారుచేసి సమాజానికి అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఖమ్మంలో గురువారం పర్యటించిన ఆయన.. నగరంలోని డైట్ కళాశాలలో సీవోఈ భవన అడ్మినిస్ట్రేటివ్, ఆధునీకరణ, అదనపు సదుపాయాల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైనదని అన్నారు. డైట్ కళాశాలల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్‌లో గొప్ప టీచర్లుగా తయారుకావాలని పిలుపునిచ్చారు. డైట్ కళాశాలలో ఎటువంటి మొక్కలు నాటాలో అనే అంశంపై ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. విభదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, మేయర్ పునుకొల్లు నీరజ, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ, డీఈవో సోమశేఖరశర్మ, ఆర్డీవో నర్సింహారావు, ఈఈలు రంజిత్, కృష్ణలాల్, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ విన్సెంట్‌రావు, ఏఈలు సురేందర్‌రెడ్డి, బాజీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలుపుకోవాలి

ఖమ్మం రూరల్, జనవరి 9: ఎన్నికల మందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గోళ్లపాడు గ్రామంలో కొండం కరుణాకర్ ఆధ్యక్షతన జరిగిన కల్లుగీత కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం నాయకులు రూపొందించిన క్యాలెండర్‌ను ప్రముఖ వైద్యుడు నారగోని రాంప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ

వైరాటౌన్: ముగ్గులను పరిశీలిస్తున్న బానోత్ చంద్రావతి, ఖమ్మం వ్యవసాయం: బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ రమాదేవి, కొణిజర్ల: గురుకుల కళాశాలలో..

ఖమ్మం వ్యవసాయం, జనవరి 9: ముగ్గుల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన పలువురు మహిళలకు కేఎంసీ కార్పొరేటర్ శీలశెట్టి రమాదేవి బహుమతులు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నగరంలోని 51వ డివిజన్ విజయచంద్ర రెసిడెన్సీ ప్రాంగణంలో మహిళలకు గురువారంముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరచిన పలువురు మహిళలకు వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రకటించిన బహుమతులను రమాదేవి అందజేశారు. వెల్ఫేర్ కమిటీ బాధ్యులు రాజేశ్వరరావు, సూర్య, కనకదుర్గ, ఆర్ఎస్ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పలు విద్యాసంస్థల్లో..

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 9: సంక్రాంతి ముందస్తు వేడుకల్లో భాగంగా ఖమ్మంలోని పలు విద్యాసంస్థల్లో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఖమ్మంలోని ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు వేసిన ముగ్గులు సంక్రాంతి శోభను ఇనుమడింప చేశాయి. కోఆర్డినేటర్లు కవిత, అనురాధ, సునంద, రమా సత్యవతి పాల్గొన్నారు.

రెజొనెన్స్ ఇన్‌ఫోలో..

ఖమ్మంలోని రెజొనెన్స్ ఇన్‌ఫో పాఠశాలలో రంగవల్లుల పండుగ నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా రంగవల్లులను తీర్చిదిద్దారు. పాఠశాల డైరెక్టర్లు నీలిమ, ఆర్‌వీ నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

'మిస్ట్' కళాశాలలో...

సత్తుపల్లిటౌన్, జనవరి 9: స్థానిక మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం మిస్ట్ ఉమెన్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సంక్రాంతి విశిష్టత, వెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే అంశంపై ముగ్గుల పోటీలు నిర్వహించారు. వీరికి పట్టణ ప్రముఖ వైద్యాధికారి డాక్టర్ కొప్పుల తులసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్‌హుస్సేన్, ఐక్యూఏసీ మిస్ట్ వెల్ఫేర్ కమిటీ కోఆర్డినేటర్ టీ.పద్మజ్యోతి, సభ్యులు శ్రీదేవి, కే.నిరోషా, జీ.ఆషారాణి, కే.సుజాత, సీహెచ్.పావని, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దిద్దుపూడిలో..

వైరాటౌన్, జనవరి 9: మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. గుడిపుడి సురేశ్, మాచర్ల నాగభూషణం, కొత్తా వెంకటేశ్వర్లు, లాల్‌మహ్మద్, పెనుగొండ ఉపేందర్‌రావు, వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, రాంగోపాల్ దాస్, బుచ్చిరామారావు, వాసిరెడ్డి భారతి, హనుమాయమ్మ, వాసవి పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో..

కొణిజర్లలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినులకు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ వీ.నవ్య బహుమతులు అందించారు. కళాశాల హెచ్‌వోడీ బీ.సమత, బీ.త్రివేణి, ఎ.సుజాత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐకేపీ ఏపీఎంగా మంగతాయారు

వేంసూరు, జనవరి 9: వేంసూరు ఐకేపీ ఏపీఎంగా సీహెచ్.అలివేలు మంగతాయారు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏపీఎం శ్రీనివాస్ బదిలీపై బోనకల్లు వెళ్లగా తిరుమలపాలెం ఏపీఎంగా పనిచేస్తున్న మంగతాయారును వేంసూరు ఏపీఎంగా బదిలీ చేశారు. ఆమెను సీసీలు ప్రసాద్, భాస్కర్, చెన్నారావు స్వాగతం పలికారు.

క్యారమ్స్‌లో చాంపియన్‌గా అలీమియా

బోనకల్లు, జనవరి 9: హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ నాల్గోతరగతి భవనంలో హైదరాబాద్ టీఎన్‌జీవో జిల్లా ఉద్యోగుల క్రీడలు జరిగాయి. క్యారమ్స్ సింగిల్స్ విభాగంలో బోనకల్లులోని ఆయుర్వేదిక్ వైద్యశాలలో ఉద్యోగిగా పనిచేస్తున్న సయ్యద్ అలీమియా విన్నర్‌గా నిలిచాడు. అలీమియాకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, ఉద్యోగులు, ఆయుర్వేదిక్ వైద్యులు అభినందించారు.

మోటార్ సైకిల్‌పై శబరియాత్ర విజయవంతం

కారేపల్లి, జనవరి 9: మండలంలోని గుంపెళ్లగూడెం గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారులు బానోత్ రమేశ్, గుగులోత్ శ్యాం మోటార్‌సైకిపై శబరిమలై యాత్రను పూర్తి చేసుకొని గురువారం స్వగ్రామానికి తిరిగివచ్చారు.

ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

కొణిజర్ల, జనవరి 9: మండలంలోని అనంతారం, అన్నవరం, పెద్దమునగాల గ్రామాల్లో రూ.8.5 లక్షల విలువ గల సింగిల్‌ఫేస్ 15 కే.వీ. ట్రాన్స్‌ఫార్మర్లను గురువారం విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు. డీఈ ఆపరేషన్ ఖమ్మం నంబూరి రామారావు, ఏడీఈ తిలక్, ఏఈ రాయల సురేశ్, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

సత్తుపల్లిటౌన్, జనవరి 9: పట్టణంలోని ద్వారకాపురికాలనీ రోడ్డు నెంబర్ 07లో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ గురువారం ప్రారంభించారు. వాటర్‌ప్లాంట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మున్సిపల్ వైస్‌చైర్మన్ తోట సుజలరాణి, కౌన్సిలర్ గాదె చెన్నారావు, నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, చల్లగుళ్ల కృష్ణారావు, కమాల్‌పాషా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు రూ.15 వేలు అందజేత

ఎర్రుపాలెం, జనవరి 9: మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆడిటోరియం విద్యుద్ధీకరణకు కళాశాల పూర్వవిద్యార్థులు వేమిరెడ్డి జగన్మోహన్‌రావు, వెంకటేశ్వర్లు, జూపూడి లక్ష్మణరావు, పూర్ణచంద్రరావు రూ.15 వేలు గురువారం అందజేశారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం రాబోయే రోజుల్లో మెరిట్ అవార్డ్సును కూడా అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రెంటాల రవికుమార్, అకాడమీ గైడెన్స్ అండ్ మానిటరింగ్ ఆఫీసర్ గడ్డమడుగు రామారావు, అధ్యాపకులు తిరుపతిరెడ్డి, విశ్వేశ్వరరావు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెనుబల్లి, జనవరి 9: మండలంలోని మర్సకుంట్ల గ్రామంలో తెలంగాణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మామిళ్ల వెంకటేశ్వర్లు గురువారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు, మండల ఉపాధ్యక్షుడు కొప్పుల నారాయణరావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్స్ అడ్మిషన్లు ప్రారంభం

పెనుబల్లి, జనవరి 9: మోడల్‌స్కూల్స్‌లో 6నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని మండలంలోని టేకులపల్లి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ బీ. రూపస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఫిబ్రవరి 28 వరకు మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ చేయాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13న ఉంటుందన్నారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్లకు ప్రవేశం కల్పిస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి, జనవరి 9: మండలంలోని సదాశివపాలెం 33/11 కే.వీ. సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం సబ్‌స్టేషన్ పరిధిలో నారాయణపురం ఫీడర్, తుంబూర్ ఫీడర్, సదాశివపాలెం ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9:00 నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని సత్తుపల్లి టౌన్ ఏఈ శరత్ గురువారం ఒక ప్రటకనలో తెలిపారు.

'ఫిబ్రవరి 15లోపు దరఖాస్తు చేయాలి'

మామిళ్లగూడెం, జనవరి 9: గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కోసం పాటుపడే (ఎయిడ్ టు వాలంటరీ ఆర్గనైజేషన్) ప్రభుత్వేతర, స్వచ్ఛంద సంస్థల నుంచి 2024-25 సంవత్సరానికి దరఖాస్తులు కోరుతున్నట్లు గిరిజన సంక్షేమశాఖ జిల్లా ఉప సంచాలకులు(డీడీ) విజయలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న సంస్థలు ngo.tribal.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 15లోపు దరఖాస్తులను పంపించాలని సూచించారు. దరఖాస్తుల హార్డ్ కాపీలను ఖమ్మం కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో అందించాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 9: జిల్లాలోని 902 పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వంట సామగ్రి సరఫరా చేసేందుకు సీల్డు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈవో పేరున రూ.5 వేల డీడీని తీసి ఈ నెల 20లోగా సమర్పించాలన్నారు.

'తత్కాల్'లో టెన్త్ ఫీజు చెల్లింపునకు మరో అవకాశం

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 9: మార్చిలో జరగబోయే టెన్త్ పబ్లిక్ పరీక్షలకు తత్కాల్ పద్ధతిలో ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు డీఈవో సోమశేఖరశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకూ ఫీజు చెల్లించని విద్యార్థులు రూ.వెయ్యి అపరాద రుసుముతో ఈ నెల 21లోగా ఫీజు చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'టెట్'కు సగం మంది గైర్హాజరు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 9: ఆన్‌లైన్ విధానంలో జరుగుతున్న టెట్ పరీక్షల్లో భాగంగా గురువారం నాటి పరీక్షలకు దాదాపు సగం మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. 1,398మంది అభ్యర్థులకు 762 మంది హాజరయ్యారు. 636 మంది గైర్హాజరయ్యారు. ఉదయం పరీక్షలో 706మందికి గాను 532మంది హాజరై 174మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షలో 692మందికి గాను కేవలం 230 మంది మాత్రమే హాజరై 462 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో ప్రతీ కేంద్రంలో కేవలం 20మంది శాతం మాత్రమే హాజరుకావడం గమనార్హం. జిల్లా వ్యాప్తంగా ఆరు కేంద్రాల్లో పరీక్ష జరుగుతున్నాయి. పరీక్ష జరుగుతున్న తీరును డీఈవో పర్యవేక్షించారు.

ఏఎస్ఆర్‌లో మోటివేషన్ తరగతులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జ